


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం / 03 మే / 2025 / పేజీలు 04

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


స్వర్ణ ప్రాజెక్టు ఆర్‌ఎఫ్ కెనాల్ నీటి పారుదల నిలిపివేత

# ఆందోళనలో రైతులు



2లో

భూభారతి చట్టంలో రెవెన్యూ సదస్సులను

## సమర్ధవంతంగానిర్వహించాలి

**- రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసడ్డి**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూభారని నూతన ఆర్ ఓ. ఆర్. చట్టంలో భాగంగా ఈ నెల 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాను ఒక మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను




పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సి.సి.ఎల్.ఎ. కమిషనర్ నవీన్ మిట్టల్, గృహ నిర్మాణ శాఖ ఎం.డి. గౌతమ, వైద్యు -ఆరోగ్యశాఖ కమిషనర్ క్రిస్టియాన జెడ్ చంగ్తులతో కలిసి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, బడనపు కలెక్టర్లు, జిల్లా బధిరులతో భూభారని రెవెన్యూ సరస్సుల నిర్వహణ, నీటి పరీ క్షలు, ఇందిరమ్మ ఇంధ్ర నిర్మాణాలు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. (మిగితా. 3)

---

గ్రామలో అభివృద్ధి కమిటీల పేరుతో

## అక్రమ వసూళ్లకు పాల్పడరాదు

**,,,,,ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మే 2, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామ అభివృద్ధి కమిటీపేరుతో వసూళ్లకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోబడును ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు ఎస్పీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో అదిలాబాద్ జిల్లా గ్రామాలలో బెల్ట్ షాపులను, ఇసుక అక్రమ రవాణాపై, కళ్ళు దుకాణాలను వేలం వేయించి ఎక్కువ ధర చెల్లించిన వ్యక్తికి ఆ గ్రామంలో వస్తువులను అమ్మే విధంగా వసూళ్లను చేయడం చట్ట విరుద్ధం అన్నారు.అదేవిధంగా గ్రామాలలో బెల్ట్ షాపులను కళ్ళు దుకాణాలను నిర్వహించుకోవడానికి అనధికారికంగా అనుమతులు జారీ చేయడానికి గ్రామ అభివృద్ధి కమిటీకి అర్హత లేదు. వారి అనుమతితో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు నిర్వహించే వారిపై,విడీసీలపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఎవరైనా గ్రామ అభివృద్ధి వలన ఇబ్బందులు ఎదుర్కొనే వారు దగ్గరలో ఉన్న తమ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని భవిష్యత్తులో అసాంఘిక కార్యకలాపాలకు, ఎలాంటి బహిష్కరణలను మరియు వసూళ్లకు పాల్పడిన చర్యలు తీసుకోబడతాయని ఎవరిని ఉపేక్షించేది లేదని జిల్లాలో ఐదు కేసులు నమోదు అయినట్టు మండలలో బేల జైనత్, బోథ్, ఇచ్చోడా పోలీస్ స్టేషన్ లో వీడీసీలపై కేసులు నమోదు అయినట్లు తెలిపారు.



---

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని

## సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించే దిశగా ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొట్టమొదటి బ్యాచ్ విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణులైన సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధి అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. మొట్టమొదటి బ్యాచ్ 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలను చదివి ఉత్తమ మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారని, భవిష్యత్తులో మంచి స్థానాన్ని సాధించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

---

బహిరంగ సభాస్థలి, హెలిప్యాడ్ ప్రాంతాలను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్

**రెబ్బెన, మే 02, సూర్య మేజర్ న్యూస్:** రెబ్బెన మండలం కాగజ్ నగర్ క్రాస్ రోడ్ వద్ద తేదీ మే 05 సోమవారం ఉదయం జరగనున్న జాతీయ రహదారి 363 ప్రారంభోత్సవం మరియు బహిరంగసభా స్థలిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా సమావేశానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అలాగే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, భోజనం మరియు త్రాగు నీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్ మణికుమార్, ఎమ్మార్వో కిరణ్, స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్, డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ ఇమ్రాన్, ఈవెంట్ మేనేజర్ అనూప్ వివిధ శాఖలకు చెందిన అధికారులు, నాయకులు పాల్గొన్నారు



---

నగదు రహిత చెల్లింపుల అమలుకు

## నోచుకోని సింగరేణి సంస్థ

**- నగదు కోసం కార్మికుల వెతుకులాట**

**మందమర్రి, మే 2, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థ మందమర్రి జిఎం కార్యాలయంలో నగదు రహిత చెల్లింపులు అమలు చేయకపోవడంతో నగదు కోసం బ్యాంకులు, ఎటీఎం ల చుట్టూ తిరుగుతూ సింగరేణి కార్మికులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు. సులభంగా, సురక్షితంగా, త్వరగా ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి డబ్బును చెల్లించేందుకు యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ సేఫ్ (యూపిఐ) అనుసంధానంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోన్ పే, పేటిఎం, గూగుల్ పే లాంటి యాప్ ల ద్వారా, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు లాంటి వాటితో పాటు క్యూ ఆర్ కోడ్‌ల ఏర్పాటుతో కస్టమర్లు స్కానర్ ను వినియోగించి ఎలాంటి రుసుము లేకుండా నగదు బదిలీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా భద్రతతో కూడిన నగదు రహిత లావాదేవీల ద్వారా చెల్లింపులు చేయాలని సూచన మేరకు విస్తృతంగా అమలు చేయడంతో గణనీయమైన పురోగతి సాధించింది. అకౌంట్ లో బ్యాలన్స్ ఉంటే చాలు జేబులో చిల్లి గవ్వ లేకున్నా నగదు రహిత లావాదేవీలను ఉపయోగించి ... ( మిగితా..3లో )

---

రోడ్లపై పశువులు వదిలిన యజమానులపై

## చట్టరీత్యా చర్యలు

**- ప్రమాదంలో 13 మందికి గాయాలు, ఒకరి మరణం.**

**,,,,,,,,ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్**

**ఆదిలాబాద్ (ఇచ్చోడ)మే 2,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోకస్మన్నూర్ వద్ద జరిగిన బస్సు లారీ ఆటో ప్రమాదంలో నిర్లక్ష్యంగా రోడ్డుపై పశువులను వదిలిన యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యజమానుల పట్ల తీవ్రంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ జంతువులు వాహన ప్రమాదాలకు కారణమవుతాయి, ఆస్తికి నష్టం కలిగిస్తాయి మరియు ట్రాఫిక్కు అడ్డుకుంటాయి, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి అని తెలిపారు. కోకస్ మనూర్ వద్ద జరిగిన ప్రమాదంలో పశువుల యజమాని రావు సబ్ షిండే ముక్రా కె గ్రామానికి చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో 13 మందికి గాయాలైనయని ఒక మహిళ చనిపోవడం జరిగిందని తెలిపారు. పశువుల యజమానులు తమ జంతువులను సరిగ్గా భద్రపరచాలని మరియు రోడ్ల దగ్గర నిర్లక్ష్యంగా వదిలివేయవద్దని తెలిపారు. పాటించకపోతే జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



సూర్య www.suryaa.com
శనివారం 03 మే 2025

# స్వర్ణ ప్రాజెక్టు ఆర్ఎఫ్ కెనాల్ నీటి పారుదల నిలిపివేత ఆందోళనలో రైతులు

**సారంగాపూర్,ఏప్రిల్ 2,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జేవులి,మలక్ చించోలి,వంజర్,గ్రామాలకు సాగునీరు అందించే ఆర్ఎఫ్ కెనాల్ నీటిపారుదలను అధికారులు గురువారం నుండి నిలిపివేశారు.దీంతో ఆరుగాలం శ్రమించి పంట పొట్ట దశలో ఉన్న సమయంలో నీరు నిలిపివేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.15 నుంచి 20 రోజులలో పంట చేతికి వస్తుందని ఆశ పడుతున్న తరుణంలో అధికారులు నీరు నిలిపివేయడం సబబు కాదని తమ పరిస్థితిని అర్థం చేసుకొని నీటిపారుదలను పునరుద్ధరించాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.రెండు మూడు రోజులలో నీటిపారుదలను పునరుద్ధరించకపోతే పంటలు ఎండిపోయి



తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అధికారులు సకాలంలో స్పందించి పంటలు ఎండకుండా కాపాడాలని వారు విన్నవించారు.ఈ విషయమై సూర్య ప్రతినిధి స్వర్ణ ప్రాజెక్టు ఏ.ఈ. పి.మధుపాల్,ని వివరణ కోరగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నీటిపారుదలను నిలిపివేశామని,డిసెంబర్ 23 నుండి ఏప్రిల్ 16 వరకు నీరుని అందిస్తామని నీటిని విడుదల చేసే ముందే రైతులకు



అవగాహన కల్పించామని అయితే కొంతమంది రైతుల విజ్ఞప్తి మేరకు మరో 15 రోజులు అనగా మే 1,వ తారీఖు వరకు నీటిని సరఫరా చేశామని ఆయన తెలిపారు.కొంతమంది రైతుల యొక్క పంటలు ఇంకా కోతకు రాలేదని పొట్ట దశలో ఉన్నట్టు మా దృష్టికి వచ్చిందని రైతుల పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

## బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్ష పదవి రాజీనామా

**బేల, మే 2,సూర్య మేజర్ : మండల**

బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్ష పదివికి రాజీనామా చేస్తున్నాని కళ్లెం ప్రమోద్ రెడ్డి బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి తెలపడంపై శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంభీర్




ఠాక్రె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పార్టీ అధ్యక్ష పదివికి కళ్లెం ప్రమోద్ రెడ్డి తన వ్యక్తి గత కారణాల వల్ల రాజీనామా చేశారు. పార్టీ అధిష్టానం మేరకు మళ్ళీ కళ్లెం ప్రమోద్ రెడ్డినే కొనసాగించాలని, మా పార్టీలో ఎలాంటి వర్గ విబేధాలు లేవు అని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాలు ఉన్నందున ఇలాంటి నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని పార్టీ అధిష్టానం కోరిక మేరకు రాజీనామాను తీరష్కరించడం జరిగిందని పేర్కొన్నారు.స్థానిక సంస్థల అనంతరం పార్టీ కార్యకర్తలు,సీనియర్ నాయకులు, సమిష్టిగా చర్చించిన తర్వాత బేల మండల అధ్యక్ష పదివి పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అప్పటి వరకు మండల బి.అర్.ఎస్ పార్టీ అధ్యక్షులుగా ప్రమోద్ రెడ్డి కొనసాగుతారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు ప్రమోద్ రెడ్డి,మాస్కె తేజరావు, విపిన్, జితేందర్, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్ కు మంచి స్పందన

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాల కేంద్రంలో స్టూడెంట్స్ ట్యూటోరియల్ ఆధ్వర్యంలో 4 నుంచి పదోతరగతి వరకు చదివే విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్టు విద్యార్థుల నుంచి విశేష



స్పందన వచ్చింది. పరీక్షలో మొదటి, రెండో స్థానాల్లో వచ్చిన వారికి వేసవి సెలవుల్లో ఉచిత శిక్షణ అందిచనున్నట్లు నిర్వాహకులు బల్గం విజెందర్, డీ లక్ష్మణ్, నరేష్ లు తెలిపారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనభరిచన వారికి విద్యార్థుల తల్లి దండ్రుల సమక్షంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భుక్య రమేశ్నాయక్, ఏఎంసీ మాజి వైస్ చైర్మెన్ శనిగారపు శ్రావణ్, మాజి కౌన్సిలర్ జన్నారపు విజయలక్ష్మిశంకర్, సీనియర్ జర్నలిస్ట్ అల్వాల శ్రీనివాస్, పోషకులు అజీజ్, బుర్ర రమేశ్, గట్ల రవి, ఉపాధ్యాయులు ఊరె రాజేశ్వర్, ప్రవళిక, మమత, తదితరులున్నారు.

## నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

**రెబ్బెన, మే02, సూర్య మేజర్ న్యూస్:**

నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు రెబ్బెన సిఐ తెలిపారు.రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామంలో శుక్రవారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు.



ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇట్టి సెర్చ్ లో సరైన పత్రాలు లేని 3 ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడం తో పాటు గుడుంబా తయారీ మరియు కొనుగోలు చేస్తూన్న ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడమైనది అని స్థానిక ఎస్ఐ డొలకసి చంద్రశేఖర్ తెలిపారు సెర్చ్ లో కానిస్టేబుల్స్ రత్నాకర్ ,శ్రీను,వెంకటేష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నేరడిగొండ మే 2 సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ



చేశారు. ఉండడం గ్రామానికి చెందిన చోటే ఖాన్ 45000, మండలంలోని తరణం గ్రామానికి చెందిన కామెడి రాజేశ్వర్కి 27,000, ఆడేగాంబి సావుబాయి కి 60000, సోనాల మండలానికి చెందిన బోరిగపు సుశీల కు 16 500, ధన్నూరు గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి కి 25500, పొట్టి రవికి 41500, నల్ల రాజేశ్వర్ రెడ్డి కి 16,500, ఊసు రాజేశ్వర్ రెడ్డి కి 10000., మండలంలోని బోరిగామ గ్రామానికి చెందిన రమేష్ యాదవ్కు 8500,గజానందు రాథోడ్కు 15,500 వినోద్ జాదవ్ కు 15,500 లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ప్రీతం రెడ్డి, మాజీ సర్పంచ్ పవన్, అభిరామ్ రెడ్డి , దేవేందర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి జక్కం శ్రీధర్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు ప్రజలు ఉన్నారు.



### వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను
## తిర్యాని మండల ప్రజలు సభ్యులు చేసుకోవాలి
### - డివై ఎస్ ఓ ఆర్ రమాదేవి మాజీ ఎమ్మెల్యే సక్కు

**తిర్యానీ సూర్య మేజర్ న్యూస్**

తిర్యానీ మండల ప్రజలు వేసవి క్రీడ వ్యాయామ ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలనిడి వై ఎస్ ఓ ఆర్ రమాదేవి మాజీ ఎమ్మెల్యే సక్కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార ఆదేశాలమేరకు, జిల్లా యువజన క్రీడ శాఖ ఆధ్వర్యంలో మే 1 నుండి జూన్ 6 వరకు






జిల్లాలో వివిధ మండలాల్లో 10 క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణాలు కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందిని, అందులో భాగంగా తిర్యని మండల్లో అథ్లెటిక్స్,వాలీబాల్,కబడ్డీ,వ్యాయామ శిక్షణ శిబిరాలను జిల్లా యువజన క్రీడల అధికారిణి ఆర్ రమాదేవి తోపాటు మాజీ ఎమ్మెల్యే సక్కులు ప్రారంభించారు క్రీడాకారులకు తగు సూచనలు చేసారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని,ముందు ముందు క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందని, వేసవి కాలంలో నీరు ఎక్కువగా తీసుకోవాలని,సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రమశిక్షణతో ఆటలు ఆడి, భవిష్యత్తు కార్యాచరణను ఏర్పరచుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తారి సాగర్, మాజీ ఎంపీపీ ఆత్రం లక్ష్మణ్ పార్టీ నాయకులు పెరుమండ్ల వెంకటేశం గౌడ్,మంచిర్యాల్ క్రీడల అధికారి జీవరత్నం, క్యాంపు ఇన్చార్జెస్ గుండం లక్ష్మణ్, సుభాష్, శ్రీను, కోచస్ విద్యాసాగర్,రవీందర్,సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### విద్య వైద్యం ,ఉపాధి రంగాలపై
# ప్రభుత్వం అశ్రద్ధ
### - బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్

**గుడిహత్నూర్ మే 02 మేజర్ సూర్య న్యూస్ :**

విద్యా వైద్యం ఉపాధి రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అశ్రద్ధ చేస్తుందని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు మెరుగైన వైద్యం అందకపోవడానికి కారణం ఈ అగ్రకుల ప్రభుత్వాలేనని మన అనగారిన వర్గాల ప్రభుత్వం వచ్చినప్పుడే పేద వర్గాలకు విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు అన్ని అందుతాయని అన్నారు. రాజ్యాధికారంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను తెలంగాణ వ్యాప్తంగా చేపట్టినట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా పిఎసిలో అన్ని గదులను సందర్శించి రోగులతో మాట్లాడి డాక్టర్ శ్యాంసుందర్ పనితీరును అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ను సందర్శించి లాండ్. ఆడర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీగా ఉద్యోగం సాధించిన ఎస్సై మహేందర్ కు భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఇచ్చి అభినందించారు. పోలీస్ స్టేషన్లలో సంస్కరణలను తీసుకురావాల్సి ఉందని అన్నారు. అనంతరం శంభు గూడలో ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమంలో మా భూమి రథయాత్ర గురించి ప్రసంగించారు. ఆశ కార్యకర్తలతో మాట్లాడి వారి సమస్యలను అడిగారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు అన్నేల లక్ష్మణ్ గుడిహత్నూర్ మండల అధ్యక్షులు బడుగు రాజేశ్వర్, నరేష్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ ప్రెస్ క్లబ్లో మే 4 న మెగా వైద్య శిబిరం

**నస్పూర్, మే 2, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలోని, శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్లో మే 4 న ఆదివారం, కరీంనగర్లోని రేనే హాస్పిటల్ ఆధ్వర్యంలో, మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని, ఇందులో క్రిటికల్ కేర్, కార్డియాలజీ, పల్మనాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజీ, యూరాలజీ, వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, అంతేకాకుండా బిఎమ్ఐ,ఈసిజి,2డి ఈకో,వంటి పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తున్నమని కరీంనగర్ రెనే హాస్పిటల్ యజమాన్యం అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి, కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, డీసీపీ ఏ భాస్కర్, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.

సూర్య www.suryaa.com



## నీట్ (యూ.జి) పరీక్ష సంధర్బంగా పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు-ఎస్పీ

**కాగజ్నగర్,మే 2,సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ పట్టణం లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల-కళాశాల లో ఈ నెల 4 న జరుగనున్న నీట్ పరీక్ష సందర్భంగా పటిష్ట పోలీస్



బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని తెలియజేశారు.నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియజేశారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా పరీక్ష జరిగేలా చూడాలని బయోమెట్రిక్ మరియు అభ్యర్థి యొక్క ఐడెంటిఫికేషన్ లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధితపై అధికారులకు తెలియజేయాలని తెలిపారు.మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గం. వరకు పరీక్ష సమయం కావున, అభ్యర్థులను ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, ఈ నిర్ణీత సమయంలో అభ్యర్థులు పరీక్ష కేంద్రం కి చేరుకోవాలని అన్నారు.అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు,రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ఒక పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు.అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించకూడదని తెలియజేశారు.షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవనిఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని సూచించారు. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందని అన్నారు.పరీక్షా కేంద్రం వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయడం జరుగుతుంది. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని, పరీక్ష కేంద్రం వద్ద 200 మీటర్ల దూరంలో ఐదుగురికి మించి వ్యక్తులు గుమికూడి ఉండవద్దని తెలిపారు. సభలు, ర్యాలీలు, మైకులతో ఊరేగింపులకు అనుమతి ఉండదని అన్నారు.పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతంలో గల జిరాక్స్ సెంటర్స్, ఇంటర్నెట్ సెంటర్స్, ఇతర దుకాణాలు మూసి ఉంచాలి. స్ట్రాంగ్ రూమ్, పరీక్ష కేంద్రం, ప్రశ్నాపత్రాలకు పూర్తిస్థాయిలో పోలీస్ బందోబస్తు నియమించడం జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. నీట్ పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులో పొందుపరిచిన నియమ, నిబంధనలు పాటించి అధికారులకు సహకరించాలని, పరీక్ష కేంద్రానికి చేరుకొనే సమయంలో అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే ఆయా పరిధిలోని పోలీస్ అధికారులకు సంప్రదించాలని ఎస్పీ తెలియజేశారు.

## మహిళలకు రక్షణ కల్పించడమే షి టీం కర్తవ్యం - షి టీం సభ్యులు

**మంచిర్యాల టౌన్,మే 2,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాకేంద్రంలోని సైన్స్ సెంటర్ లో విద్యార్థులకు షీ టీం సభ్యులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించి,మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అన్నారు.మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.సైబర్ నేరాల పై అవగాహన కలిపించారు.వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు.ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు.అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు,ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి, షీ టీం సభ్యులు శ్రవణ్,జ్యోతి,శ్రీలత, విద్యార్థులు,టీచర్స్ పాల్గొన్నారు.



## నీట్ పరీక్ష అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ మే 02, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో నీట్ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 287 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, ఇందులో 209 మంది మహిళ అభ్యర్థులు, 78 మంది పురుష అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. నీట్ పరీక్ష ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, ప్రభుత్వం చే గుర్తించబడిన ఏదైనా గుర్తింపు పత్రం, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో పాటు ఒక పెద్ద సైజు ఫోటోను అడ్మిట్ కార్డు పై అతికించి తీసుకురావాలని, అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రాన్ని ఒకరోజు ముందుగా తెలుసుకోవాలని తెలిపారు. అభ్యర్థులతో పాటు పరీక్షా కేంద్రంలోనికి పారదర్శకమైన వాటర్ బాటిల్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు, ఏదైనా ఒక గుర్తింపు కార్డు, దివ్యాంగులు అవసరమైన ధ్రువపత్రాలను అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష ముగిసిన తర్వాత విద్యార్థి ఒరిజినల్, డూప్లికేట్ ఓ ఎం ఆర్ జవాబు పత్రాలను ఇన్విజిలేటర్ కు ఇచ్చి కేవలం ప్రశ్న పత్రాన్ని మాత్రమే వెంట తీసుకుని వెళ్లాలని, అడ్మిట్ కార్డు సైతం ఇన్విజిలేటర్ కు ఇచ్చి వెళ్లాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి హ్యాండ్ కర్చీఫ్, మొబైల్ ఫోన్లు, గడియారం, బెల్ట్, ఆభరణాలు, చెవి రింగులు, గొలుసులు, ఉంగరాలు,



ఎలక్ట్రానిక్ పరికరాలు, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్ప్నర్, వైట్నర్ మొదలగు వాటిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులకు అవసరమైన పెన్నులను పరీక్షా కేంద్రంలోని అందించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని, ప్రతి గదిలో 24 మంది విద్య అభ్యర్థులు ఉంటారని, ప్రతి గదిలో ఇద్దరు ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తారని, పరీక్ష పూర్తిగా సి సి కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు.

## కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తూ మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**మందమర్రి, మే 2, సూర్య మేజర్ న్యూస్.**

దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణతో పాటు కులగణన చేపట్టాలని



కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపతానికి క్షీరాభిషేకం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో భాజపా నాయకులు మాట్లాడుతూ జనాభా లెక్కలతో పాటే కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం చారిత్రకమని అన్నారు. అయితే కాంగ్రెస్ ఘనత అని చెప్పుకుంటున్న ఆ పార్టీ నాయకులు యూపీఏ పాలనలో ఎందుకు చేయలేదు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ నిర్ణయం భారతదేశ ప్రజలు హర్షించదగినదని తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగలన అస్తవ్యస్తంగా అడ్డదిడ్డంగా తప్పుల తడకగా ఉందదని ఇప్పుడు కేంద్రం చేపట్టబోయే జనగణన కులగలనుతో అన్ని వర్గాల జనాభా పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని దాని ప్రకారమే ప్రభుత్వ పథకాలు ఇతర స్కీములు వర్తింప చేయబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపెల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు డివీ దీక్షితులు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రొడ్డమోహన్ , రాం టెంకి దుర్గరాజ్, కోలేటి శివ, కొంతం రాజు, ఎర్రోజు శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పారిపెల్లి శ్రీనివాస్, ఓం ప్రకాష్, రామ్మూర్తి, మొగిలి అంజయ్య, రాజేంద్రప్రసాద్ నాయకులు చెలిమేటి చంద్రమౌళి, జువ్వాజి భాస్కర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జ్వర పీడిత గ్రామాల్లో వైద్య శిభిరం

**వాంకిడి మే 2సూర్య మేజర్ న్యూస్**

గత సంవత్సరం గుర్తించిన మలేరియా జ్వర పీడిత గ్రామాలలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సోనాపూర్, చిచ్చుపల్లిలో గ్రామస్తులకు ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించారు. మలేరియ లక్షణాలు ఉన్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండ తీవ్రతల దృష్ట్యా ప్రజలు అనవసరంగా బయటికి వెళ్లోద్దని సూచించారు. ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 5 గంటల తర్వాత పనులు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్, పిహెచ్ఎన్ క్రిష్టియాన, హెల్త్ అసిస్టెంట్ భగవాన్దాస్, గోదావరి, సుంద, ఆశలు కిష్టుబాయి, కమల, సునీత, మాన్కుబాయి పాల్గొన్నారు.



## మున్నూరు కాపుల ఐక్యతతోనే హక్కుల సాధన...

### - జిల్లా అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ పటేల్

**కాసిపేట, ఏప్రిల్ 2 , సూర్య మేజర్ న్యూస్**

మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలని, ఐక్యతతోనే హక్కుల సాధన జరుగుతుందని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్ స్పష్టం చేశారు. శుక్రవారం కాసిపేట మండలంలోని దేవాపూర్ లోని సల్పాలవాగు సమీపంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్నూరు కాపు నూతన కమిటీ సన్మాన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్ తో కలిసి హాజరై మాట్లాడారు. మున్నూరు కాపులు అంతా ఐక్యంగా ఉండి కావాల్సిన హక్కులను సాధించుకోవాలన్నారు. మున్నూరు కాపు విద్యార్థులకు ప్రతి ఏడాది బుక్స్ అందించడం జరుగుతుందని, పేదింటి యువతి పెళ్లికి



మంగళ సూత్రాలు అందించడం జరుగుతుందన్నారు. పేదలకు సంఘం తరుపున సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం కాసిపేట మండల మున్నూరు సంఘం నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్ ను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్, మండల అధ్యక్షుడు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్, మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం తిరుపతి పటేల్, జిల్లా యూత్ అధ్యక్షుడు తేంద్ర శ్యామ్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి ఇంగు నారాయణ పటేల్, గౌరవాధ్యక్షులు అగ్గు శ్రీనివాస్ పటేల్, సిద్ధం బాపు పటేల్, ఉపాధ్యాక్షులు మచ్చ ఆశోక్ పటేల్, మడిపల్లి తిరుపతి పటేల్, సిద్ధం రాములు పటేల్, కోశాధికారి పానగంటి రాజేందర్ పటేల్, సంయుక్త కార్యదర్శి సూరం కిషన్ పటేల్, పానగంటి తిరుపతి పటేల్, గుర్రాల వేణు పటేల్, పానగంటి అశోక్ పటేల్. పులుగం మల్లేశ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### - డి సి సి అధ్యక్షులు విశ్వప్రసాద్

**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో గ్రామాలను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తామని డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని లంజన్వీర.మండోకర్వాడ గ్రామాల్లో ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టి తీసుకురావాలని అన్నారు. సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందని అన్నారు. వాంకిడి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు గణేష్, దాదాజీ, అనిల్, మల్లయ్య, సురేందర్, జైరాం, పెంటు, తదితరులు పాల్గొన్నారు.